ఇటీవల వెన్నుముక సర్జరీ చేయించుకున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని పరామర్శిస్తున్న వివిధ డివిజన్ల మాజీ కార్పొ రేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డి, టంగుటూరి నాగరాజు తదితరులు

–మన్సూరాబాద్, జనవరి 23:

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న డిగ్రీ కాలేజ్ విద్యార్థులు

సైదాబాద్, జనవరి 23 : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి పౌరుడు ఓటు వేయడం తన బాధ్యతగా గుర్తించాలని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐజాజ్ సుల్తానా అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానికంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు వేయటం ద్వారా ప్రజల జీవితాలను మెరుగు పర్చుకొనే అవకాశం కలుగుతుందని ఓటును అమ్ముకోకూడదన్నారు. ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవడానికి, ఓటు ప్రాధాన్యతపై విద్యార్థులు నిర్వహిస్తున్న ర్యాలీ ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యక్షులు డాక్టర్ భిక్షం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పట్ట వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీలక్ష్మి, శైలజ, కెమిస్ట్రీ విభాగపు అధిపతి శ్రీనివాసులు, భౌతికశాస్త్ర విభాగపు అధిపతి డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, జనవరి 23 : విజయపురి, ఆర్కేపురం, అష్టలక్ష్మి, అల్కాపురి, సౌత్‌ఎండ్‌పార్కు 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ కె.కె.రామకృష్ణ తెలిపారు. విజయపురి ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు విజయపురి కాలనీ, లక్ష్మీనగర్, ఎస్‌బీఐ కాలనీ, టెలిఫోన్ కాలనీ రోడ్డు నెం.1, కొత్తపేట ప్రధాన రహదారి, రిలయన్స్ వెనుక ప్రాంతం, ఆర్కేపురం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఇంద్రనగర్, సౌభాగ్యపురం, ఆర్కేపురం, టెలిఫోన్ కాలనీ పరిసర ప్రాంతాలు, అష్టలక్ష్మి ఫీడర్ పరిధిలో అష్టలక్ష్మి దేవాలయం ఏరియా, వాసవి కాలనీ పరిసర ప్రాంతాలు, అల్కాపురి ఫీడర్ పరిధిలో అల్కాపురి, స్నేహపురి కాలనీ, ఆర్కేపురం పరిసరాలు, సౌంత్‌ఎండ్‌పార్కు ఫీడర్ పరిధిలో సౌత్‌ఎండ్‌పార్కు, మన్సూరాబాద్ ఓల్డ్ విలేజ్, శైలజపురి కాలనీ, సేవన్‌హిల్స్ కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు.

నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించండి

నిధులు కేటాయించాలని కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఆర్కేపురం, జనవరి 23 : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆర్కేపురం, సరూర్‌నగర్ డివిజన్‌లకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో కాలనీల్లో సమస్యల పేరుకుపోయి అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ ఇలంబర్తిని ఎమ్మెల్యే కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్కేపురం, సరూర్‌నగర్ డివిజన్లలో రూ.12కోట్ల 28 లక్షలతో 23 పనులకు నిధులు కేటాయించాలని కోరారు. నిధులు కేటాయింపు లేకపోవడంతో కాలనీల్లో, బస్తీల్లో సమస్యలు తిష్టవేస్తున్నాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఇస్తాంబుల్, డల్లాస్ నగరంగా తీర్చిదిద్దుతామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం వారి పాలన ఎట్లవుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పనుల కోసం పెట్టినటువంటి ప్రతిపాదనలకు కూడా నిధులు విడుదల చేయడం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఈస్ట్‌జోన్ ఆర్టీవో కిష్టయ్య

మలక్‌పేట, జనవరి 23: ప్రమాద రహిత ప్రయాణాల కోసం ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఈస్ట్‌జోన్ ఆర్టీవో లెక్కల కిష్టయ్య సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఈస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయం ఆధ్వర్యంలో నాగోల్ ట్రాక్ నుంచి ఎల్‌బీనగర్ చౌరస్తా వరకు మోటార్ డ్రైవింగ్ స్కూల్‌ల కార్లతో అవగాహన ర్యాలీ నిర్వహించి రోడ్డు భద్రతా నియమాలు, రోడ్డు భద్రతా, మోటార్ వెహికిల్ యాక్ట్ 1988, 2019లపై వాహనచోదకులకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్టీఓ కిష్టయ్య మాట్లాడుతూ రోడ్డు భద్రత అందరి బాధ్యతని అన్నారు. ప్రమాదాలు లేని సురక్షిత ప్రయాణాలకోసం ప్రతి ఒక్కరూ రోడ్డు సేఫ్టీ నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించటం ద్వారా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చునని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకొని ఈస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయం ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై నెల రోజులుగా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేనివారే ఎక్కువగా ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. మైనర్ డ్రైవింగ్‌లు ప్రమాదకరమని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హెల్మెట్, సీటు బెల్ట్ ధరించకుండా వాహనాలు నడుపటం, సిగ్నల్ జంపింగ్‌లకు పాల్పడటం, రాంగ్ రూట్లో వెళ్లటం, మద్యం సేవించి వాహనాలు నడపటం, ర్యాష్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపటం, ఫిట్‌నెస్‌లేని వాహనాలను రోడ్లపై తిప్పటం, కాలుష్య నివారణ నియమాలను పాటించకపోవటం వంటివి అన్ని రోడ్డు భద్రతా నియమాల కిందకే వస్తాయని, చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతను సామాజిక బాధ్యతగా గుర్తెరగాలని రోడ్డు భద్రతా నియామాలను పాటిస్తేనే ప్రమాదరహిత ప్రయాణాలు సాధ్యమని పేర్కొన్నారు. రోడ్డు సేఫ్టీ నియమాల ఉల్లంఘనకు పాల్పడితే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని, లైసెన్సులను కూడా రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డీటీటీ, ఎంవీఐ అమర్‌నాథ్, ఎంవీఐలు రమేశ్‌బాబు, నరేంద్రపాల్‌సింగ్, రాధిక, బాలరాం, ఏఎంవీఐలు మధుసూదన్‌రెడ్డి, అష్రఫ్‌ఖాన్, జాన్, నాగోల్ డీటీటీ సిబ్బంది పాల్గొన్నారు.

మోటార్ డ్రైవింగ్ స్కూల్ కార్లతో ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్న ఆర్టీవో కిష్టయ్య, ఎంవీఐలు

వరదనీటి కాల్వ పనులు పూర్తి చేయాలి

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత, జీహెచ్ఎంసీ ఈఈ ఏకాంబరం

సైదాబాద్, జనవరి 23 : ఏడాదిన్నర కాలంగా నత్తనడక నడుస్తున్న డీఎస్ నగర్‌లో వరద నీటి కాల్వ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత అధికారులను ఆదేశించారు. గురువారం జీహెచ్ఎంసీ సంతోష్‌నగర్ సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి వరద నీటి కాల్వ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న వరద నీటి కాల్వ నిర్మాణ పనులను అధికారులు, కాంట్రాక్టర్ పట్టించుకోకపోవటంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఏడాదిన్నర కాలంగా కొనసాగుతున్నాయన్నారు. కేవలం ముప్పై శాతం పనులను చేసి మిగతా 70శాతం పనులను అలాగే వదిలివేటయంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిలిపివేసిన పనులను సత్వరమే పూర్తి చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పనులను పూర్తి చేయటంలో జీహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కొత్తవాళ్లను నియమించి పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. డివిజన్‌కు కొత్త అభివృద్ధి పనులు మంజూరులో, నిధులు కేటాయింపు, బిల్లుల చెల్లింపుల్లో అధికారులు ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్నారని ఆమె ఆరోపించారు. అధికారుల వైఖరిని జీహెచ్ఎంసీ కమిషనర్, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, పనుల్లో జాప్యం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో సహించేదిలేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సంతోష్‌నగర్ సర్కిల్ ఈఈ ఏకాంబరం, ఏఈలు శిరీష, అన్సారీ, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, బస్తీవాసులు రమేశ్, సాయి, జగన్, ధనరాజ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న సంతోష్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ నాయక్

సైదాబాద్, జనవరి 23 : వాహనదారులందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సంతోష్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ నాయక్ సూచించారు. ట్రాఫిక్ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం చంపాపేట, ఐఎస్ సదన్ చౌరస్తాలో వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ నర్సింహ నాయక్ మాట్లాడుతూ వాహనాలు నడిపించే వారందరూ హెల్మెట్, కారు సీటు బెల్ట్‌ను ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వాహనాలను నడపటంతో పాటు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, సెల్ ఫోన్లు మాట్లాడుతూ మద్యం సేవించి, రాంగ్ రూట్లలో అతివేగంగా వాహనాలను నడపరాదన్నారు. వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, అతిక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంతోష్‌నగర్ ట్రాఫిక్ ఎస్సైలు, పోలీసులు తదిరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలపై భరోసాకే ఫ్లాగ్‌మార్చ్

మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాలనీల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ నరేశ్

మలక్‌పేట, జనవరి 23: శాంతి భద్రతలపై ప్రజలకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్‌లను నిర్వహిస్తున్నట్లు మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్ అన్నారు. సౌత్‌ఈస్ట్‌జోన్ డీసీపీ, మలక్‌పేట ఏసీపీల ఆదేశాల మేరకు మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్ ఆధ్వర్యంలో మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీ బ్లాక్, ఆస్మాన్‌ఘడ్, దిల్‌సుఖ్‌నగర్, గడ్డిఅన్నారం, మూసారాంబాగ్, సలీంనగర్ ప్రాంతాల్లో ఏఆర్ఎఫ్ బాలగాలు, స్థానిక పోలీసులతో కలిసి నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు అన్నివిధాల సహకరించాలని, ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు సాధ్యమని అన్నారు. మలక్‌పేట ప్రాంతంలో అన్నివర్గాల ప్రజలు నివసిస్తున్నారని, కాస్మోపాలిటన్ కల్చర్ ఇక్కడ కనిపిస్తుందని, ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలన్నదే పోలీసుశాఖ ముఖ్యోద్దేశమని అన్నారు. శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలిగించేందుకే ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్, ఎస్ఐలు నవీన్, సంజీవరెడ్డి, సురేశ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చాదర్‌ఘాట్ పోలీసుల ఆధ్వర్యంలో..

చాదర్‌ఘాట్ పోలీసుల ఆధ్వర్యంలో పీఎస్ పరిధిలోని ఓల్డ్ మలక్‌పేట డివిజన్‌లోని వాటర్ ట్యాంగ్, హౌజింగ్ బోర్డు కాలనీ, పోచమ్మ బస్తీ తదితర కాలనీల్లో ఏఆర్ఎఫ్ బలగాలతో కలిసి మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ రాజు, డబీర్‌పురా ఇన్‌స్పెక్టర్ నాను నాయక్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ శాంతి భద్రతలు పటిష్టంగా ఉంటేనే సమాజం శాంతియుతంగా ఉంటుందని, పోలీసులు ఎల్లవేళలా శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేస్తున్నారని అ న్నారు. చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ రాజు, డబీర్‌పురా ఇన్‌స్పెక్టర్ నాను నాయక్, ఎస్ఐలు భరత్‌కుమార్, శ్రీనివాసులు, పర్వేజ్ పాల్గొన్నారు.

జాబితాలో అనర్హుల పేర్లు

కొత్తగూడలో మాట్లాడుతున్న ఎంపీడీవో సరిత

కందుకూరు, జనవరి 23 : గ్రామ సభల్లో ప్రతి దరఖాస్తు దారుడికి న్యాయం చేస్తామని ఎంపీడీవో సరిత తెలిపారు. మండల పరిధిలోని కొత్తగూడ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందవద్దని ఇది నిరంతరం ప్రక్రియ అని తెలిపారు.

అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

నూతనంగా దరఖాస్తులు చేసుకోవాలని పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు.అర్హులైన ప్రతి దరఖాస్తును తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజు, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, నాయకులు బొక్క సంజీవరెడ్డి, సౌడపు శేఖర్‌గౌడ్, మాజీ డైరెక్టరు సామ ప్రకాశ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియ కన్వీనరు బొక్క దీక్షిత్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సాధ మల్లారెడ్డి, రాయిచెట్టు యాదయ్య, బొక్క దామోదర్‌రెడ్డి, క్రిష్ణయ్య, సుధాకర్‌రెడ్డి, బొక్క దేవేందర్‌రెడ్డి, తల్లోజు మాధవాచారి, అంగన్‌వాడీ టీచరు సరస్వతి, అనిత, మంజుల, తిరుపతిరావు, లోకేశ్వర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, హన్మంత్‌రెడ్డి, ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

తిమ్మాపూరులో..

తిమ్మాపూరులో గ్రామ సభ గందరగోళంగా జరిగింది. అధికారులను ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించారు.జాబితాలో తమ పేర్లు ఎందుకు రాలేదని, అర్హులకు కాకుండా అనర్హుల పేర్లు జాబితాలో ఉన్నాయని అధికారులను నిలదీశారు. ఎందుకు గ్రామ సభను నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు.ఉన్నోల్లకే పథకాలను చేర్చారని పేర్కొన్నారు. అర్హుల పేర్లను జాబితాలో చేర్చే వరకు గ్రామ సభను నిర్వహించవద్దని పట్టుబట్టారు. అధికారులను ప్రశ్నిస్తుండడంతో పోలీసులు రంగప్రవేశం చేసి అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలను అక్కడి నుంచి తీసుకవెళ్లారు. అధికారులను ప్రశ్నిస్తే పోలీసుల చేత గ్రామ సభ నుంచి తీసుకవెళ్తారా అంటూ ప్రజలు మండిపడ్డారు. అదే కందుకూరు, నేదునూరు, సరస్వతిగూడ, అగర్‌మియగూడ,ముచ్చర్ల, సరస్వతిగూడలో జరిగిన గ్రామ సభలో మోహన్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ఆదుకోవాలి

నేదునూరులో మాట్లాడుతున్న మహేంద్రకుమార్‌రెడ్డి

కందుకూరు, జనవరి 23 : పేద విద్యార్థులను దాతలు ఆదుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ లయన్ డాక్టరు మహేంద్రకుమార్ రెడ్డి కోరారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ కోశాధికారి లయన్ కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్తా, సత్యనారాయణ గుప్తాల సౌజన్యంతో వారి తండ్రి దివంగత జనార్ధన గుప్తా జ్ఞాపకార్థం నేదునూరు మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకోవడం పై సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ విష్ణుప్రియ, నాయకులు రమేశ్, శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

శ్రీపురం కాలనీ ఫేజ్2లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, జనవరి 23 : నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. గురువారం డివిజన్‌లోని శ్రీపురం కాలనీ ఫేజ్2లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం కాలనీలో ఉన్న సమస్యలను స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సికిందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా రోడ్డుకు మరమ్మతులు

కొత్తపేట డివిజన్ ఎస్‌బీహెచ్ కాలనీ వేంకటేశ్వర దేవాలయం ముందు అధ్వానంగా వేసిన ప్యాచ్ వర్క్ పనులు

ఎల్బీనగర్, జనవరి 23: పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కన పెట్టి తమ పనిని మమ అనిపించడమే లక్ష్యంగా కాంట్రాక్టర్లు పనిచేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం కూడా వీరికి వరంలా మారుతోంది. వెరసి కాలనీ ప్రజలు, ప్రయాణికులకు మాత్రం నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ పరిస్థితి కొత్తపేట డివిజన్ ఎస్‌బీహెచ్ కాలనీ శ్రీ వేంకటేశ్వర దేవాలయం ముందురోడ్డులో చోటు చేసుకుంది. ఈ రోడ్డులో పైన్‌లైన్ పనులు పూర్తి చేసిన అనంతరం రోడ్డు పై ప్రయాణించేందుకు వీలులేని స్థితిలో అధ్వానంగా మారింది. కానీ ఇటీవలే ఈ రోడ్డులో ప్యాచ్ వర్క్ పనులను బీటీతో చేపట్టారు. అయితే ఈ బీటీ (బ్లాక్ టాప్) ప్యాచ్‌వర్క్‌ను సరిగ్గా వేయలేదు. దీంతో ఎదుగుదిగుడులతో రోడ్డు వేయకముందు ఉన్న పరిస్థితి కంటే దారుణంగా తయారయిందని పలువురు వాపోతున్నారు. అంతే కాక ఈ ప్యాచ్ వర్కు పనులు కూడా పూర్తిగా చేపట్టలేదు. దేవాలయం ముందు రోడ్డుకు కొంత మేర వేసి మిగతాది వదిలేశారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్యాచ్ వర్క్ పనులను సక్రమంగా చేపట్టే విధంగా చూడాలని కోరారు.

వక్ఫ్‌బోర్డు స్థలాల కబ్జాలపై చర్యలు



కబ్జాలను పరిశీలిస్తున్న వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ ఆజాముల్లా, ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్

సైదాబాద్, జనవరి 23 : మాదన్నపేట ఈద్గా సమీపంలో ఉన్న శ్మశాన వాటిక స్థలాన్ని సంరక్షణకు తగిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ ఆజాముల్లా అన్నారు. గురువారం యాకుత్‌పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌తో కలిసి ఆయన శ్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్గాకు ఎదురుగా ఉన్న శ్మశాన వాటికకు చెందిన వక్ఫ్ బోర్డు స్థలాన్ని కొందరు కబ్జాచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి కబ్జాదారులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వక్ఫ్‌బోర్డు స్థలాన్ని కొందరు కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని ఎంపీ,ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారన్నారు. వక్ఫ్‌బోర్డు స్థలంలో అక్రమ నిర్మాణాలు జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

తల్లి జ్ఞాపకార్థం షెడ్డు నిర్మాణం

బడంగ్‌పేట: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడలో తల్లి రామిడి కళావతి వర్ధంతి సందర్భంగా శ్మశాన వాటికలో షెడ్డు వేయించినట్లు బడంగ్‌పేట బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి తెలిపారు. గురువారం కళావతి వర్ధంతి కావడంతో తన తండ్రి రామిడి పత్రాప్ రెడ్డి షెడ్డును ప్రారంభించినట్లు తెలిపారు. సొంత నిధులతో షెడ్డు నిర్మించినట్లు పేర్కొన్నారు. నాదర్‌గుల్‌లో ఉన్న మాతృదేవో భవన అనాథ ఆశ్రమంలో 3 క్వింటాళ్ల బియ్యం, అన్నదాన కార్యక్రమం చేసినట్లు ఆయన తెలిపారు. కార్పొరేటర్ రాంరెడ్డి, నాయకులు ముత్యాల కృష్ణ, వీరకర్ణారెడ్డి, శ్రీనివాస్, దర్శన్ ఉన్నారు.

ఆగమయ్యకాలనీలో సీసీరోడ్డు ప్రారంభం



సీసీరోడ్డును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, జనవరి 23: కాలనీల్లో అస్తవ్యస్తంగా మారిన రోడ్లను పునరుద్ధరించి ప్రజలు, వాహనదారుల ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి ఆగమయ్యకాలనీలో రూ. 20.30 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీరోడ్డును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా కాలనీల్లో అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు పూర్తిస్తాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జనార్దన్‌రెడ్డి, వసుధ, సుజాత, వసంతి, ఆంజనేయులు, సతీశ్‌రెడ్డి, వెంకటాచారి, శ్రీరాములు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public are informed that my client Smt. Gunde Krishnaveni W/o. Gunde Srinivas R/o. H.No.1-83, Lasker Guda, Near Water Tank, Hayathnagar (M), R.R. Dist. has lost while travelling in RTC Bus from Kuntloor to Hayathnagar on 10-01-2025, the original document in respect of Plot No. 21, in Sy. No. 161, situated at Kuntloor (V), R.R. Dist. admeasuring 155 sq.yds. or 129.5 sq.mts. as noted hereunder, the sale deed doc.No. 13687/1994 dated 18-11-1994 registered on the file of